క్లుప్తంగా

విజయవాడ వెళ్లి పింఛను అందజేత



విజయవాడలో గంట మణెమ్మకు పింఛను అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్

పెదపాడు: పక్షవాతం కారణంగా విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పెదపాడుకి చెందిన గంట మణెమ్మ చికిత్స పొందుతోంది. మణెమ్మ ప్రతి నెలా పింఛను పొందుతోంది. ఆసుపత్రిలో ఉండటంతో పెదపాడు వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్ విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పింఛను అందించాడు. దీంతో కుటుంబస భ్యులు సంతోషం వ్యక్తం చేసారు.

నాడు- నేడు పనులను సమీక్షించిన అధికారులు



పెదపాడులో మండల స్థాయి అధికారులతో సమీక్ష చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

పెదపాడు: మండలంలోని నాడు–నేడు ఫేజ్ 2 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డ బ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్‌వీవీ సత్యనారాయణ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పెదపాడు మండలంలో చేపట్టిన నాడు – నేడు ఫేజు 2 పనుల ప్రగతి, నిధులు వినియోగంపై ఆరా తీసారు. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఈ సీహెచ్ రమేష్, ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్, ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ డీవీరమణ పాల్గొన్నారు.

ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా నాగేశ్వరరావు



దెందులూరు: దెందులూరు మండల ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఎ.నాగేశ్వరరావు శనివారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నిడమర్రు తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి దెందులూరుకు బదిలీపై వచ్చారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్లపై అధిక వడ్డీ



దెందులూరు బ్యాంకు శాఖలో మాట్లాడుతున్న మేనేజర్ నాగార్జున

దెందులూరు: డిపాజిట్లపై అత్యధిక వడ్డీ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ బ్యాంకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అని దెందులూరు మేనేజర్ నాగార్జున, క్యాషియర్ రామకృష్ణ అన్నారు. శనివారం దెందులూరులో వారు మాట్లాడుతూ ఏడాది నుంచి రెండేళ్లలోపు జనరల్ సిటిజన్‌కు 8.10 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు 8.60 శాతం వడ్డీ ఇస్తున్నామన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేటు అందిస్తామన్నారు. ఈ అవకాశాలు దెందులూరు మండలంలో లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ నాగార్జున కోరారు.

పెదనిండ్రకొలనులో ఉచిత కుట్టు శిక్షణ శిబిరం



కుట్టు శిక్షణను పరిశీలిస్తున్న మాలతీ రాణి

నిడమర్రు: గ్రామీణ ప్రాంత మహిళలు ఉపాధి పొందేందుకు తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణాల మాలతీరాణి అన్నారు. శనివారం పెదనిండ్రకొలనులోని బీసీ సామాజిక భవనంలో తపన ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాలతీ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు గారపాటి చౌదరి సేవలను పలువురు కొనియాడారు. 3 నెలలు కుట్టు శిక్షణ ఉంటుందని, దీన్ని గ్రామంతోపాటు సమీప గ్రామాల ప్రజలు నివియోగించుకోవాలని ఫౌండేషన్ ప్రతినిధి శివగణేష్ కోరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అడపా శోభారాణి, జిల్లా మానవత మాజీ అధ్యక్షుడు సాగిరాజు జానకిరామరాజు తదిరతురులున్నారు.

ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వట్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం



పెదపాడు మండలంలోని వట్లూరులో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు శివారు సీతారామపురంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సీసీ డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఇళ్ల నిర్మాణానికి రుణాలు అందించాలని కోరారు. వాటి పరిష్కారానికి వెంటనే అధికారులను సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోనే ప్రజలకు సత్వర సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థనను ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రతి గ్రామంలో ఒక గ్రామ సచివాలయం, ఓ రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ బల్క్ మిల్క్ సెంటర్లు నిర్మించామన్నారు. గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం, మల్టీపర్పస్ సెంటర్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, వట్లూరు సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, ఎంపీటీసీ త్సవలం కనకదుర్గ, ఉపసర్పంచ్ మధు, గుజ్జుల నవీన్, బత్తుల ఏసురాజు, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్, ఏఈ చైతన్య పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



కొత్తగూడెంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మహేష్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: చెట్టుపై నుంచి పడి నడుం విరిగి వైద్య చికిత్స పొందుతున్న గాలాయగూడెంకు చెందిన దర్శిన మహేష్‌కు శనివారం కొత్తగూడెంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రూ.70 వేలు చెక్కును అందించారు.

ఎమ్మెల్యే పరామర్శ : కొత్తగూడెంలో ఇటీవల చలమలశెట్టి దశరధరామారావు మృతి చెందారు. శనివారం ఆయన కుమారుడు వెంకటరమణను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శించారు. దశరధరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం సర్పంచ్ పరసా లక్ష్మీసుజాత కనకరాజు, గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, నాయకులు తోట అచ్చియ్య, మునునూరు వెంకటేశ్వరరావు, ఉదయ్‌భాస్కర్, సత్తిబాబు, జిల్లా కార్యదర్శి పులవర్తి సంతోష్, ఎంపీటీసీ పులవర్తి వరమణి తదితరులున్నారు.

వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. దెందులూరు, పెదపాడు మండలం నుంచి వచ్చిన ప్రజలు సమస్యలు విని ఎమ్మెల్యే కార్యాలయ రిజిస్టర్‌లో నమోదు చేయించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

దెందులూరు నియోజకవర్గంలో 2,21,301 ఓటర్లు



దెందులూరులో మాట్లాడుతున్న ఈఆర్వో సత్యనారాయణ

దెందులూరు: దెందులూరు నియోజకవర్గంలో 2,21,301 ఓట్లు ఉన్నాయని పురుషులు 1,08,241, మహిళలు 1,13,052, ట్రాన్స్‌జెండర్లు 8 మంది ఉన్నారని దెందులూరు నియోజకవర్గ ఈఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం మొత్తం ఫారం- 7కు 13,960 దరఖాస్తులు వచ్చాయన్నారు. జనవరి 5వ తేదీన ఫైనల్ ఓటరు లిస్టును ఎన్నికల సంఘం ప్రకటిస్తుందన్నారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ అని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉన్నదో లేదో పరిశీలించుకోవాలన్నారు. నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్. ఇన్ వెబ్‌సైట్‌లో మొబైల్ నంబరు, ఓటరు కార్డుకు లింక్ చేసి ఉండాలన్నారు. శని, ఆదివారాలు ఓటర్ల నమోదు శిబిరం ప్రతి గ్రామంలో నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 2,3 తేదీల్లో ఓటర్ల నమోదు కార్యక్రమం మరోసారి నిర్వహిస్తామన్నారు. దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 239 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. జీరో డోర్ నంబర్ పేరిట గల ఓట్లు 87, ఒకే ఇంటి డోర్ నంబరుపై 10 మంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు 641 మంది ఉన్నారన్నారు. 26.10.23న ఓటర్ల నమోదు యాప్ నిలిచిపోయిందన్నారు. డబుల్ ఎంట్రీ, డెత్, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లి పోయినవారి ఓట్లు తొలగించామన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహించాలని ఈఆర్వో సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉంగుటూరు నియోజకవర్గంలో 604 దరకాస్తులు

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజవర్గంలో ఓటు కోసం 604 మంది దరకాస్తు చేసుకున్నారని ఉంగుటూరు తహసీల్దారు వెంకటరమణ వెల్లడించారు. ఉంగుటూరు మండలంలో 143, భీమడోలు మండలంలో 217 మంది, నిడమర్రు మండలంలో 145 మంది, గణపవరం మండలంలో 99 మంది దరకాస్తు చేసుకున్నారని వివరించారు. తొలగింపులకు 132 దరకాస్తులు వచ్చాయని తెలిపారు. అడ్రస్ మార్పులకు 278 దరకాస్తులు వచ్చాయని తెలిపారు. తహసీల్దారు వెంకటరమణ ఇంకా ఓటర్లు తమ దరకాస్తులు చేసుకోవచ్చునని ఆయన వివరించారు.

వైభవంగా కోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవం



భీమడోలు ఆలయంలో కొలువైన సీతారామచంద్ర స్వామి



భీమడోలులో స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తదితరులు

భీమడోలు: భీమడోలులో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం, సీతారామచంద్రులు, లక్ష్మణ, హనుమంతుల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా శనివారం ముగిసింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు, స్థపతి రావిపాటి వెంకట ప్రసాద్ పర్యవేక్షణలో వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్చరణల నడుమ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దాతలు, భక్తులు విరాళాలతో నిర్మించిన ఈ ఆలయంలో భద్రాద్రి రామాలయంలో కొలువైన రీతిలో ఇక్కడ సీతారాముల విగ్రహాలు కొలువు తీరారు. ఆలయంలోని స్వామి వార్లను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆయనకు పండితులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, బీజేజీ రాష్ట్ర నాయకులు తపన చౌదరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలోని ప్రతిష్ఠించిన సీతారామచంద్ర వార్లను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పెద్దలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి భరోసా



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సర్పంచ్ పలగాని సునీత

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కలిప్తోందని సర్పంచ్ పలగాని సునీత అన్నారు.పెదవేగి మండలం పినకడిమిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. దెందులూరు నియోజకవర్గంలో చిట్టచివరి ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకం అమలు చేశారని తెలిపారు. పినకడిమిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పంచాయతీ పరిధిలోని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఎంపీటీసీ గెడ్డం సుజాత మాట్లాడుతూ సురక్ష వైద్య శిబిరాలను ప్రజలంతా వినియోగించుకున్నారని తెలిపారు.

అందుబాటులో 164 రకాల మందులు

ఒక్క రుపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పేదల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందని ఈఓఆర్డీ శ్రీనివాసులు అన్నారు. 164 రకాల మందులు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అనంతరం వివిధ సమస్యలతో వైద్యుల వద్దకు వచ్చిన వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు దగ్గరుండి వైద్యసేవలను పర్యవేక్షించారు. ఐసీడీఎస్ బృందం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లోని పౌష్టికాహార పదార్థాలను నాయకులు రుచిచూసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు అరుణ్‌కుమార్, శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ గెడ్డం ఏసుపాదం, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన

పెదపాడు: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రత్యేక నమోదు కేంద్రాల్లో ఓటర్ల నమోదులు చేయాలని తహసీల్దార్ అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారి జీ విజయకుమార్ రాజు తెలిపారు. పెదపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాలను తహసీల్దార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల విధులను, నూతన ఓటర్ల నమోదు, మరణించిన వారిని తొలగించే విధానాలను వివరించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. జత చేయాల్సిన పత్రాలను తప్పకుండా జతచేసి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి నమోదులు చేయరాదన్నారు. మరణించిన వారిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రాంబాబు, రవికుమార్ బీఎల్వోలు పాల్గొన్నారు.

తెల్ల దోమ, వేరు కుళ్లు తెగుళ్లను నివారించాలి



కొత్తపల్లిలో ఉద్యానవన శాఖ ఉద్యోగులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త ప్రవీణ దీప్తి

దెందులూరు: పామాయిల్, కొబ్బరి, మామిడి, కోకో, నిమ్మ వంటి పంటల్లో వచ్చే తెల్ల దోమ, వేరుకుళ్లు వ్యాధుల నివారణలో సాగు రైతులు అప్రమత్తంగా ఉండాలని సైంటిస్టు డాక్టర్ కే. ప్రవీణ దీప్తి అన్నారు. శనివారం గోపన్నపాలెం శివారు కొత్తపల్లిలో డాక్టర్ ప్రవీణ దీప్తి, ఎస్ఎస్‌డీ బయోసైన్స్, సద్భావన రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ఉద్యోగులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పిలాకార తెల్లదోమ, డానోధర్మ తెగుళ్ళు, సమగ్ర యాజమాన్యంపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఏ విధంగా ఉద్యాన పంటల్లో పొందవచ్చు, సాగులోని మెళకువలు, వ్యాధుల నివారణ, మందుల వాడకంలో మోతాదు, తెగుళ్ల లక్షణాలపై అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎస్.రామ్మోహనరావు మాట్లాడుతూ ఉద్యానవన రైతులు సాగులో శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఉద్యానవన సహాయ సంచాలకులు శాంతి మాట్లాడారు. సైంటిస్టు ప్రవీణ దీప్తి ఉద్యానవన సాగు, రైతులకు సూచనలు, సలహాలతో పాటు గ్రామ శివారు ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను జిల్లా అధికారులు రామ్మోహనరావు, శాంతి అభినందించారు. ఆమెను శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఉత్తమ సమాజ స్థాపనకు మానవత కృషి



పూళ్లలో విద్యార్థులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందిస్తున్న మానవత ప్రతినిధులు

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనలో మానవత సేవా సంస్థ అందిస్తున్న సేవలు నిరుపమానమని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు అన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురం గ్రామానికి చెందిన ఉమ్మడి రాష్ట్ర న్యాయ కార్యదర్శిగా పని చేసిన దివంగత వట్టి వీర వెంకట సత్యనారాయణ శత జయంతి వేడుకలు శనివారం ఘనంగా ముగిసాయి. మండల మానవత సేవా సంస్థ అధ్యక్షుడు వట్టి సుగుణాకర్ ఆధ్వర్యంలో ఎంఎంపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఐఐటీ భువనేశ్వర్‌లో చదువుతున్న అమజాల అభిరామ్ తల్లిదండ్రులను సత్కరించి వారికి ప్రతిభ పురస్కారం కింద రూ.25వేల చెక్కును అందించారు. భీమడోలుకు చెందిన ప్రతిభ గల పేద విద్యార్థులు బుంగా చంద్రశేఖర్, యార్లపాటి స్పందనకు ఒకొక్కరికీ రూ.15వేల చొప్పున ప్రతిభా పురస్కారం కింద చెక్కులను అందించారు. దీర్ఘకాలిక రోగంతో బాధపడుతున్న కుక్కల దేవికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. పూళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.35వేల విలువ గల కంప్యూటర్‌ను బహూకరించారు. తొలుత జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు అధ్యక్షత వహించారు. పూళ్ల ఉన్నత పాఠశాల మెరిట్ విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల విద్యా కమిటి చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటి చైర్మన్ సాగిరాజు జానకిరామరాజు, శాంతి రథాల చైర్మన్ అప్పకరాంబాబు, రీజనల్ చైర్మన్ పుప్పాల గోపి, ఆడిట్ కన్వీనర్ జి.రమణశంకర్, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, కెరీర్ గైడెన్స్ జిల్లా ప్రతినిధి తుమ్మల ఉమామహేశ్వరరావు, మండల, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం



భీమడోలులో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి

భీమడోలు: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా తొలి రోజైన శనివారం భీమడోలులోని 89, 90 పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. కొత్తగా ఓట్లు కోసం, మార్పులు, చేర్పులు కోసం నమోదు చేసుకున్న దరఖాస్తుల వివరాలను బీఎల్‌వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో డోర్ నంబర్ల స్థానంలో అంకెలు కాకుండా అక్షరాలు వచ్చిన 214 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని కేటగిరీలకు సంబంధించి 2,300 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ఓటర్ల జాబితాలకు సంబంధించి వివరాలు సమచారం అందించాలన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, డిప్యూటీ తహసీల్దార్ షంషూద్దీన్, వీఆర్వో వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పెదవేగి సర్కిల్ సీఐగా శ్రీనివాసకుమార్



సీఐ శ్రీనివాస్‌కుమార్

పెదవేగి : కోడిపందేలు, పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపుతానని పెదవేగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కొండవీటి శ్రీనివాసకుమార్ అన్నారు. శనివారం పెదవేగి సర్కిల్ పరిధిలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసకుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మొదటిసారిగా స్టేషన్‌కు వచ్చిన సీఐకు, పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి, దుశ్శాలువాతో సత్కరించారు.

నకిలీ పట్టాపై చర్యలు తీసుకోవాలి

దెందులూరు: ఏలూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఈ నెల 15 నుంచి నిరాహార దీక్షలు చేపడుతామని పోతునూరు గ్రామానికి చెందిన వీరబాపూజీ, కోటేశ్వరరావు అన్నారు. శనివారం దెందులూరులో వారు మాట్లాడుతూ పోతునూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి నకిలీ పట్టా పుట్టించారని,దీనిపై జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దెందులూరు తహసీల్దార్ విచారణ నిర్వహించి విజయలక్ష్మి వద్ద ఉన్న పట్టా నకిలీదని తేల్చి, దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందించారని తెలిపారు. తహసీల్దార్ నివేదిక మేరకు నకిలీ పట్టాను రద్దు చేయమని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్డీవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా కాలాయపన చేస్తున్నారని వారు ఆరోపించారు.

ఘనంగా సీతారామస్వామి కల్యాణోత్సవం

భీమడోలు: గుండుగొలనులో దేవాదాయ ధర్మశాఖ పరిధిలోని సీతారామ స్వామి ఆలయంలో శనివారం శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండ గంగరాజ్‌కుమార్ పర్యవేక్షణలో దివి గోపాలాచార్యులు, ఆలయ అర్చకులు సాయి సుధీరాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని ధృవ మూర్తులకు అభిషేకాలు, ఉత్సవ మూర్తులకు శాంతి కల్యాణం, విశేష పూజలు నేత్రపర్వంగా నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

రెండు లక్షల శివలింగాలు సిద్ధం

దెందులూరు: దెందులూరు శ్రీ రామదండు ఆధ్వర్యంలో ఏడు రోజులుగా 2 లక్షల మట్టి శివలింగాలను తయారు చేసినట్టు కమిటీ సభ్యులు జీ. గోపాల్ తెలిపారు. శనివారం దెందులూరు బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో తయారు చేసిన 2 శివలింగాలను శనివారం ఆయన పరిశీలించి దెందులూరు గ్రామ భక్తులను, శ్రీరామదండు కమిటీ సభ్యులను, తయారు చేయించిన కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజును, డైరెక్టర్ సత్యనారాయణను అభినందించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి శివుని పంచామృతాలు, కలశాలలతో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. 108 మంది ముత్తైదువులకు పసుపు, కుంకుమలు ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని కరస్పాండెంట్ నూకరాజు అన్నారు.

నేడు నారాయణపురంలో 'గడపగడపకు'

ఉంగుటూరు: మండలంలోని నారాయణపురంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు నారాయణపురంలో 211వ రోజు గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనాలని మంగరావు కోరారు.